01ATP03_01ATP03.qxd 03-02-2026 PM 10:52 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


## భూ తగాదాల్లో తల్లి కొడుకుల దారుణ హత్య



హత్య జరిగిన సంఘటనలో రక్తం మరకలు



హత్యకు గురైన తల్లి కుమారుడు (ఫైల్‌ఫోటో)

**శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో భూ తగాదాలలో సోమవారం రాత్రి తల్లికొడుకులను దారుణంగా హత్య చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు తరిమెల గ్రామానికి చెందిన లేట్ నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు, కొద్ది సంవత్సరాల క్రితం నల్లప్ప చనిపోవడంతో రెండు కుటుంబాల మధ్య భూ తగాదలు మొదలయ్యాయి. ఇందులోభాగంగా రెండవ భార్య యల్లమ్మ (అంగన్వాడి టీచర్)(38), కొడుకు చిన్న(22) సోమవారం రాత్రి హత్యకు గురయ్యారు. పోలీసులు విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు గత కొంత కాలంగా ఆస్తికి సంబంధించిన వివాదాలు వారి కుటుంబ సభ్యుల మధ్య కొనసాగుతున్నట్లు తెలిసింది. గ్రామస్తుల వివరాల మేరకు హత్యకు గురైన యల్లమ్మను వెంటాడి వెంటాడి తలనరికి కాలనీలో తిప్పడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురైనట్లు తెలిపారు. అదే విధంగా ఆమె కుమారుడు చిన్నను సైతం నరికి, తలపై బండరాయి వేసి హతమార్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ ఘటనపై పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు చేసిన ప్రత్యేక బృందంచే దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



- ఏపీసీసీ.చీఫ్ వైయస్ షర్మి విబిజీరాంజీ చట్టాన్నిరద్దు చేయాలని డిమాండ్..
- బీజేపీ పై నిప్పులు చెరిగిన ఏపీ కాంగ్రెస్ పార్టీచీఫ్
- నిరు పేదలకు న్యాయం చేయటానికే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్.షర్మిల

**శెట్టూరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త**

ఉపాధిహామీ పథకాన్ని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్.షర్మిల అన్నారు.మంగళవారంమండల పరిధిలోని ఐదుకల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏపిసీసీచీఫ్ వైయస్ షర్మిల ఉపాధిహామీ పరిరక్షణ యాత్రలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంభూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మాట్లాడుతూ...ప్రస్తుతం ఉపాధిహామీ పేరును కేంద్రప్రభుత్వం మార్చడం కేంద్ర ప్రభుత్వంనుండి వచ్చేనిధులు తగ్గించడం వంటివిచేస్తూ ఉపాధిహామీ పథకాన్నినిర్వీర్యం చేయాలని చూస్తుందని పేదలకుచేయుతగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈపథకాన్ని ప్రారంభించిందని ఈపథకాన్ని యదాతదంగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నేడు ఉద్యమం చేపట్టింది.ఉపాధిహామీ పథకాన్ని ఫిబ్రవరి2వతేదీన ప్రారంభించి నేటికి 20సంవత్సరాలు పూర్తి అవుతోందని ఉపాధి హామీ కార్మికులు అందరూ ఈ ఉద్యమానికి బాసటగా నిలవాలని ఐదుకల్లు గ్రామ ప్రజలను కోరారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ కుటుంబానికి ఆర్థిక సంవత్సరం లో కనీసం100రోజులు నైపుణ్యం తో పనులు కల్పించే వారని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో వందరోజులు పనులు కల్పించ లేదని ఇప్పుడు నిధులు తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేస్తోందని నాడు ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆదర్శగా నిలిచిన ఉపాధిహామీ పథకం నేడు బీజేపీ ప్రభుత్వం బ్రష్టుపట్టించారన్నారు. ఉపాధిహామీ కూలీల డబ్బులు కూలీల ఖాతాలకువేయించిన ఘనత దివంగత నేత వై యస్.రాజశేఖర్ రెడ్డికే చెల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆయా మండలా లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కి తెగిందా..స్టిక్కు పేలిందా..?

- అక్రమ భూగర్భ గనిలో ప్రమాదం
- ఇద్దరికి తీవ్రగాయాలు..రహస్యంగా చికిత్స
- అధికారుల పొంతనలేని సమాధానాలు







ప్రమాదం చోటు చేసుకున్న అక్రమ భూగర్భ గని, సొరంగం వద్ద తవ్వకాలకు ఆనవాలు, మొన్న కనిపించని పరికరాలు..నేడు ప్రత్యక్షమయ్యాయి

**పెద్దవడుగూరు(తాడిపత్రి), ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం కొండుపల్లి వద్ద ఓ భూగర్భ గనిలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. పరిమి చరణ్, తమ్మినేని శ్రీనివాసులు పేర్ల మీద రిజిష్టరు అయిన సర్వే నంబర్లు 697,698, 699 తదితర వాటిలోని భూముల్లో సొరంగాలు తవ్వి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి భూగర్భం నుంచి స్టీటైట్ ఖనిజాన్ని తరలిస్తున్న సందర్భంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఖనిజాన్ని పగలు తరలిస్తే కొందరు నిక్కచ్చి అధికారుల కన్ను పడుతుందనే ఉద్దేశంతో కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టి రాత్రి వేళల్లో ఇక్కడ ఖనిజం వెలికి తీస్తున్నా కళ్లకు గంతలు కట్టుకున్న కొందరు అధికారులు పొంతనలేని సమాధానాలతో కాలం వెల్లదీస్తుండటం విశేషం.

పాతవాటిని అమర్చిన కలుగుల్లో పేర్చిన జెలిటిన్ స్టిక్స్ పేలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని బహిరంగ చర్చ నడుస్తున్నా.. స్టిక్కు కాదు..కొక్కి తెగిపడటంతో బకెట్‌లోని స్టీటైట్ రాళ్లు మీదపడి గాయమైనట్లు కార్మికులు,అధికారులు చెబుతుండటం గమనార్హం.ఈ ప్రమాదంలో కొండుపల్లికి చెందిన 26 ఏళ్ల బోయ అనిల్, 25 ఏళ్ల గొల్ల నరేష్‌ల కాళ్ల వద్ద తీవ్రగాయాలు అయినట్లు సమాచారం.రాత్రి 10 గంటల పైన ప్రమాదం చోటు చేసుకోవడంతో అత్యవసర చికిత్స అందక తీవ్రంగా రక్తస్రావమ వుతున్న ఈ ఇద్దరు కార్మికులను అనంతపురంలోని పావని ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కార్మికుల పరిస్థితిని చూసి ఆసుపత్రి సిబ్బంది వారిని మరెక్కడికైనా తీసుకొని వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో వారిని బెంగళూరుకు తరలించినట్లు తెలిసింది. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సోమవారం రాత్రి ప్రమాదం జరిగితే మంగళవారం మధ్యాహ్నం వరకు ఏ ఒక్క అధికారి కూడా సంఘటనా స్థలానికి రాకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులకే సమాచారం చేరి ఏమి జరిగిందని క్షేత్రస్థాయి అధికారులను విచారించగా మాకు కూడా ఇప్పుడే తెలిసిందని తాపీగా సమాధానమిచ్చి మాఫీ చేసే ప్రయత్నం చేయడం విశేషం.

**అధికారులు ఏమంటున్నారంటే..!**

**మాకు సంబంధం లేదు. సమాచారం లేదు.-ఓబుళరెడ్డి, గనులశాఖ డివిజనల్ అధికారి, తాడిపత్రి.**

ప్రస్తుతం ప్రమాదం జరిగిన విషయంపై మాకు సమాచారం లేదు. ప్రమాదం జరిగిందని చెబుతున్న భూముల్లో చరణ్ అనే పేరు మీద ఎలాంటి లీజుకు అనుమతి లేదు. ఈ ప్రమాదంపై గనుల భద్రతా సంచాలకులు(డీఎంఎస్) విచారణకు వచ్చినప్పుడు మేము హాజరై పరిస్థితిని సమీక్షిస్తాం. ఎలాంటి లీజు లేని చోట తవ్వకాలు జరుగుతుంటే దాన్ని పర్యవేక్షించాల్సింది రెవెన్యూ శాఖనే తప్ప మాకు సంబంధం లేదు. ఆ సర్వే నంబర్లలో ఎలాంటి లీజు మంజూరు చేయలేదు.

**గనుల శాఖకు లేఖ రాస్తాం- ఉషారాణి, తహసీల్దార్, పెద్దవడుగూరు.**

ప్రస్తుతం ప్రమాదం జరిగిందని చెబుతున్న ప్రాంతంలో లీజు ఉందా లేదా అనే విషయం నిర్ధారించమని గనుల శాఖకు లేఖ రాస్తాం.ప్రమాదానికి గురై పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పిన ఇద్దరు కార్మికులతో వీడియో కాల్ చేసి మాట్లాడాం. వారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లుంది. కొక్కి తెగిపోవడంతో బకెట్‌లోని రాళ్లు పడే ఈ ప్రమాదం జరిగిందని గాయపడిన కార్మికులు చెబుతున్నారు. ఇంకా విచారించాల్సి ఉంది.

## చంద్రబాబు పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం

- ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూరిర్త చేయాలన్న డిమాండ్‌తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 5న నిర్వహించనున్న ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో వవైసిపిప జిల్లా అధ్యక్షులు అనంత వెంకరామిరెడ్డి ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహ్మద్ వసీంలతోపాటు పార్టీ నేతలు, పార్టీ శ్రేణులతో కలిసి ఛలో పోతిరెడ్డిపాడు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ జలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ 9.6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంపై వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభించారన్నారు. తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా దాదాపు రూ.3,700 కోట్లతో వైసిపి పాలనలోనే పనులు ప్రారంభమయ్యాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన రహస్య ఒప్పందంతోఓ రాయులసీమ ఎత్తిపోతల పనులను చంద్రబాబునాయుడు ఆపేశారని, స్వయంగా రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని చెప్పారన్నారు. వైఎస్.జగన్ రాయలసీమకు నీటిని అందించాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టు పనులను చేపడితే చంద్రబాబునాయుడు పనులు ఆపేసి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. హంద్రీనీవా వెడల్పుతోపాటు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనునలు చేపట్టాలన్న డిమాండ్‌తో ఈ నెల 5న నంద్యాల జిల్లాలోని పోతిరెడ్డిపాడులో వైసిపి ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ శ్రేణులు, తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కొండలు కరిగి పోతున్నా...కళ్ళు తెరవని అధికారులు..!

- యథేచ్ఛగా గ్రానైట్,గ్రావెల్ అక్రమ తవ్వకాలు...! - అధికారుల ఉదారతతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...!





గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న హిటాచి, జేసీబీ, ట్రాక్టర్ వాహనాలు

**ధర్మవరం, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

ప్రకృతి సంపదను కాపాడాల్సిన వారే చూసీచూడనట్లు వ్యవహరిస్తుంటే.. అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ధర్మవరం మండలంలో అటవీ సంపద కొల్లగొట్టబడుతోంది. రాజకీయ అండదండలు, అధికారుల ఉదారత తోడవ్వడంతో అక్రమ మైనింగ్ మాఫియా చెలరేగి పోతోంది. కొండలు కరిగిపోతున్నా, ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. స్థానిక రైతులు, గ్రామస్థులు తమ నివాసాలకు, తమ ప్రాణాలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎంత మొరపెట్టుకున్న వీరి ఆగడాలు ఆగకుండా నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.దాదాపు సంవత్సరాలపాటు ఈ తతంగం జరుగుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించి చర్యలు తీసుకోకపోగా వారిపైనే తమ ఉదాసీనత చూపెడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు చూస్తే... ధర్మవరం మండలం దర్శనిమల పంచాయతీ వెంకట తిమ్మాపురం గ్రామం వద్ద యతెచ్చుగా కొండలను తవ్వి గ్రానైట్ బండలను మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కొందరు అక్రమార్కులు. వీరు గ్రానెట్ బండలను, మట్టిని అక్రమంగా తరలించే క్రమంలో తమ పంట పొలాలు దుమ్ము ధూళితో పాటు నాశనమైపోతున్నాయని, అంతేకాకుండా వీళ్ల పేలుళ్ల జరిపినప్పుడు గ్రామంలో ఉన్న తమ ఇళ్లకు భద్రత లేకుండా పోవడమే కాకుండా తమ ప్రాణాలకు కూడా అపాయం కలిగే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక రైతులు, గ్రామ ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినా పరిష్కారం మాత్రం గగనంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ అధికారులకు పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు ఈ సమస్యను తెలియజేసినా ఫలితం లేకుండా పోతోందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు ప్రజలు కోరుతున్నారు.

**తాహశీల్దార్ ఏమన్నారంటే:**

ఇప్పటివరకు ఆ గ్రామాల వద్ద గ్రానైట్ తరలిస్తున్నట్టుగాని, మట్టిని తవ్వి తరలిస్తున్నట్టుగాని తమ దృష్టికి రాలేదని వెంటనే తమ రెవిన్యూ సిబ్బందిని పంపి ఆ గ్రామాల పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ తవ్వకాలు మట్టి తవ్వకాలను నిలిపివేయించి.తప్పకుండా చర్యలు తీసుకుంటామని ధర్మవరం మండల తాహశీల్దార్ సురేష్ వార్తకు వివరణ తెలిపారు.

## పాడైపోతున్న... పట్టించుకోరా..!

- అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన మార్కెట్ యార్డ్



శిథిలమైపోతున్న భవనం

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

మార్కెట్ యార్డ్ కు ఆదాయ మార్గాలు ఉన్నప్పటికీ అధ్వానంగా మార్చేశారు. పిచ్చి మొక్కలు,చిట్టేడివిని తలపిస్తున్న ముళ్ళపొదులు విస్తారంగా పెరిగాయి. చుట్టూ ఉన్న కాలనీవాసులకు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్నాయి భవనాలు పాడైపోతున్న అధికారులు చూసి చూడనట్లు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. కనీసం పాలకవర్గమైన దృష్టి మళ్లించి ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలను తొలగించి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ విశాలమైన మైదానంలో భవనాలు, గోదాములు నిర్మాణం చేశారు. రైతులు పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు మిగతా 2లో...

రాయలసీమ ఎత్తిపోతల పథకం ఏ ప్రాంతానికి అన్యాయం చేసే స్కీం కాదని ఈ పథకం పనులను చంద్రబాబు ఆపేశారని, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ వద్ద జరిగే

## బహిరంగ సభకు జిల్లా నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలి

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

**అనంతపురం రూరల్, జనవరి 3 ప్రభాతవార్త:**

రాయలసీమ ఎత్తిపోతల పథకం ఏ ప్రాంతానికి అన్యాయం చేసే స్కీం కాదని. అలాంటి పథకం పనులను చంద్రబాబు ఆపేశారని రాప్తాడు మాజీ ఎంఎల్ఎ, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లావైఎస్సార్‌సిపికార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 5న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అనంతపురం జిల్లా నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలి. సాగునీటి హక్కుల కోసం పోరాడాలి. మసిపూసి మారేడు కాయ చేస్తున్న చంద్రబాబు వైఖరిని తిప్పికొడదామన్నారు.ఈరోజు చంద్రబాబు ఎన్నో ఆశలు కల్పించి ఊసూరుమనిపించారు. ఆయన చెప్పేవన్నీ ఆచరణ సాధ్యం కానివని మాలాంటి వాళ్లు చెబినా సంపద సృష్టిస్తామని చంద్రబాబు మాట్లాడారని, అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దందాకు తెరతీశారు.ఉపాధి హామీ పథకానికి సంబందించి రాష్ట్ర వాటాను 40 శాతం డిపాజిట్ చేయాల్సింది. ఈ వాటాను పంపితేనే కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. అయితే రాష్ట్ర వాటా ఇప్పటిదాకా పంపలేదు. ఫలితంగా రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కనుమరగయ్యే పరిస్థితి. ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన 3 లక్షల కోట్లు ఇళ్ల రద్దయ్యాయి. నిర్మాణాలు ప్రారంభమై అవి ఏ దశలో ఉన్నా కేంద్రం నిధులు ఇచ్చే పరిస్థితి లేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొంది. ఒక్కో ఇంటికి కేంద్రం లక్షా 50 వేలు ఇవ్వాల్సి ఉంది. రాష్ట్రం ప్రతి ఇంటికి రూ. 30 వేలు ఇస్తుంది. ఇప్పటిదాకా రాష్ట్ర వాటా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కేంద్రం విడుదల చేసిన నిధులనే ఒక్కో ఇంటికి రూ. 1.80 లక్షల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది తప్పితే రాష్ట్ర వాటా ఇవ్వలేదనే విమర్శ కేంద్రం చేస్తోంది. కేంద్రం ప్రత్యేక యాప్ తీసుకొచ్చింది. ఇందులో రాష్ట్రం 20 లక్షలకు సంబంధించిన వాటా రూ. 6 కోట్లు డిపాజిట్ చేస్తేనే కేంద్ర ప్రభుత్వం వాటా విడుదల చేస్తుంది. మార్చి 31లోగా చెల్లించకపోతే ఆ తర్వాత కేంద్రం రూపాయి కూడా విడుదల చేయదు. 1.0లో ఒక్కో ఇంటికి రూ. 30 వేలు, 2.0లో ఒక్కో ఇంటికి లక్షరూపాయలు రాష్ట్ర వాటాగా పంపాల్సి ఉంది. అనంతపురం నగరం, రూరల్ పాపంపేట, కక్కలపల్లికాలనీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ఆలమూరు, కొడిమిలో ఇళ్ల పట్టాలుఇచ్చిఇళ్లనిర్మాణాలకు శ్రీకారం చుట్టాం. 8వేలమందికి ఇళ్ల పట్టాలిచ్చాం. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన సంస్థ నుంచి డబ్బులు ఆశించిన ప్రజాప్రతినిధులు నిర్మాణాలు జరగకుండా అడ్డుకున్నారు. విజిలెన్స్ విచారణ పేరుతో పనులు ఆపించారు. గాలేరు-నగరి, హంద్రినీవా, తెలుగుగండ, ఎస్ఆర్‌బీసీ కాలువలకు సంబంధించిన పోతిరెడ్డిపాడుహెడ్‌రెగ్యులేటర్‌కు నీళ్లు అందాలంటే శ్రీశైలం డ్యాంలో 881 అడుగుల ఎత్తులో నీళ్లు ఉండాలి. అది వరద రోజుల్లో తప్ప తక్కిన రోజుల్లో సాధ్యం కాదు. 2024కు పూర్వం తెలంగాణ టీడీపీ వారితో ఎన్‌జీటీలో చంద్రబాబు కేసులు వేయించారు. ఫలితంగానే ఎన్‌టీజీ నుంచి నోటీసులు వచ్చినా కనీసం స్పందించడం లేదని,అనంతపురం జిల్లాకు కూడా తీవ్రమైన నష్టం జరుగుతోంది. హంద్రీ-నీవా చివరి ఆయకట్టు ప్రాంతాలైన చిత్తూరు, రాయచోటి జిల్లాలకు నీళ్లు ఇవ్వడం ఇబ్బందిగా మారడంతో గండికోట నుంచిగాలేరు-నగరి ప్రాజెక్ట్ ద్వారా హంద్రీ-నీవాకు లింకు చేసేటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని జగన్‌తీసుకొచ్చారు. 50 శాతం పనులు కూడా పూర్తయ్యాయి. ఇది పూర్తయితే అనంతపురం, కర్నూలు జిల్లాలకు 20 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. హంద్రీ-నీవా కాలువను 40 టీఎంసీల నుంచి 63 టీఎంసీలకు వెడల్పు చేస్తామని గతంలో చంద్రబాబు చెప్పారు. జగన్ హయాంలో పనులు కూడా జరిగాయి. ఇది పూర్తయితే 63 టీఎంసీలు అనంతపురం, కర్నూలు జిల్లాకు వచ్చే పరిస్థితి. ఆ ప్రాజెక్టును కూడా చంద్రబాబు ఆపేశారని అన్నింటా వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రజల దృష్టి మళ్లించేందుకు తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చాడు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని సిట్ కూడా స్పష్టమైన నివేదిక ఇచ్చింది. అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రేపొద్దున ప్రభుత్వం మారితే ఇదే వైఖరి కొనసాగితే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. దేవుడిని రాజకీయానికి వాడుకోవడం తప్పు. పవన్‌కళ్యాణ్ ఇప్పటికైనా తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చంద్ర కుమార్, సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గోపాల్ రెడ్డి, లింగారెడ్డి, మండల ఉప కన్వీనర్ రామ్మోహన్,రాప్తాడు మండలం మాజీ కన్వీనర్ శేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు బానుకోట శివ, ఉప్పరపల్లి శ్రీనివాసులు, చిరంజీవి, నిఖిల్ యాదవ్, శేషు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చలో పోతిరెడ్డిపాడు పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

### భూ హక్కులకు భద్రత కోసమే...

## రాజముద్ర పాస్ బుక్కులు

- మండలంలోని జవ్వులదిన్నెలో...రైతులకు పాసు బుక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



రైతులకు పాస్ బుక్కులు అందజేస్తున్న కలెక్టర్

**గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

రైతుల భూహక్కులకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం గోరంట్ల మండలం జవ్వులదిన్నె గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూముల కొనుగోలు సమయంలో సర్వే చేయించుకోకపోవడం మిగతా 2లో...

## పంచాయతీ కార్యదర్శులపై డిపిఓ ఆగ్రహం

- అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- పంచాయతీ నిధులు దుర్వినియోగం అయితే కఠిన చర్యలు - డిపిఓ సమత

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డిపిఓ

వివిధ పంచాయతీల్లో అభివృద్ధి నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు పలు విమర్శలు ఉన్నాయని కార్యదర్శులపై డిపిఓ సమత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిలమత్తూరు, లేపాక్షి పంచాయతీలకు చెందిన కార్యదర్శులతో ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇంటి గుత్తలు, వాటర్ ట్యాక్స్ సక్రమంగా ఎందుకు వసూలు చేయడం లేదని కార్యదర్శులను నిలదీశారు. పంచాయతీ అభివృద్ధికి ఆ నిధులే కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోజు ఉదయం ఏడున్నర గంటలకు పంచాయితీ కేంద్రాల్లో కార్యదర్శులు చెత్త సేకరణ కార్యక్రమాల్లో పాల్గొని పర్యవేక్షించాలని సూచించారు. అటెండెన్స్‌లు కూడా అప్పటికే వేయాలని పేర్కొన్నారు. పంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనులను రోజువారి పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక నేతలతో కలిసి పరిష్కరించాలని డిపిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ శివ నారాయణరెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి జరిగిందని నిర్ధారణ కాకముందే వైసిపి పై బురద జల్లడం మానుకోవాలి

కోర్టులో కల్తీ నేరం నిర్ధారణ కాకముందే పోస్టర్లు డిజైన్ చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలి- మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పోలీసులకు వినిసపత్రం ఇస్తున్న మెట్టు గోవింద్ రెడ్డి

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు కల్తీ జరిగిందని కోర్టులో నిర్ధారణ కాకముందే వైసిపి పెద్దలపై నిందలు వేసి బురద జల్లడం మానుకోవాలని రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు స్థానిక వైసిపి కార్యకర్తలు నాయకులతో కలిసి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోస్టర్లు అతికించి మాజీమంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతి బంగానికి దారి చేసిన విధంగా ఉన్నాయని ప్రజలలో భయం ఆందోళన అశాంతిని కలిగించే ప్రజాప్రభావానికి దారి తీసే ప్రకటనలు చేయడం కోర్టులో నిర్ధారణ లేని తప్పుడు సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసి ప్రజలకు హాని ఆందోళన కలిగించడం లడ్డు ప్రసాదం నాణ్యత లేదా పదార్థాలపై నిజంగా ఏదైనా అనుమానం ఉంటే అది చట్టపరమైన విధానాలు గొప్ప విచారణ మరియు అర్హత కలిగిన అధికారుల ద్వారా మాత్రమే పరిష్కరించాల్సిని ఉండగా ఇలా బహిర్గతం చేసి ప్రజల మనోభావాలు దెబ్బతీతంగా గౌరవ ముఖ్యమంత్రి ప్రకటన చేయడం తగదని తగదన్నారు మెట్టు గోవింద్ రెడ్డి తో పాటు చైర్ పర్సన్ పోరాళ్ల శిల్ప మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గౌను ఉపేందర్ రెడ్డి మేకల శ్రీనివాసులు పోరాళ్ల శివ తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో అందత్వ నివారణ పరీక్షలు

బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కళ్లజోడు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల కేజీబీవీ జడ్పీ హైస్కూల్ పాఠశాలలోని విద్యార్థులకు కంటి వైద్యనిపుణులు వెంకటరమణ గారు కంటి పరీక్షలు చేయడంతో దృష్టిలోపంతో బాధపడుతున్న 40 మంది పాఠశాల విద్యార్థులు బయటపడగా మంగళవారం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ చేతుల మీదుగా వారందరికీ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కంటికి సంబంధించిన జబ్బులు రాకుండా ముందు జాగ్రత్తగా కంటి చూపు మందగించకుండా ఆకుకూరలు గుడ్డుపాలు కూరగాయలుతప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఎస్ఓ సౌజన్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, పి హెచ్ ఎన్ ఆది బయమ్మ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్ ఉపాధ్యాయులు సంగీత, మంజుల, సరిత విద్యార్థులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నూతన కమిటీ ఎంపికైన దృశ్యం

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహయాదవ్, నియోజకవర్గ కార్యదర్శి వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శ్రీసాయి జూనియర్ కళాశాలలో గౌతమ్‌యాదవ్ అధ్యక్షతన విద్యార్థి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టణ కమిటీ కార్యదర్శిగా యుగేందర్, కోశాధికారిగా జశ్వంత్‌తో పాటుగా 11 మందిని కార్యవర్గ సభ్యులుగా, 21 మందిని సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు.

## శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై మంగళవారం ఆలయ ఈఓ నరసింహమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌తో పాటు సర్పంచు ఆదినారాయణ, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన బాలాజీ, అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, తదితరులు ఉత్సవాల ఏర్పాట్లపై చర్చించారు. ఆలయ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించే విధంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డిష్ మంజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



శివరాత్రి ఉత్సవాలపై చర్చిస్తున్న దృశ్యం

## అక్కమ్మ ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

కంబదూరులో ఘనంగా హెరిటేజ్ వాక్



హెరిటేజ్ వాక్ ర్యాలీ చేపడుతున్న అధికారులు, విద్యార్థులు

కంబదూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఆలయ పరిసర ప్రాంతాలలో శ్రమదానం చేస్తున్న దృశ్యం

కంబదూరులోని పురాతన అక్కమ్మ ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి అక్కమ్మ ఆలయం వరకు హెరిటేజ్ వాక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో ఆలయ చరిత్ర, విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ ఆలయ పరిరక్షణపై అవగాహన కల్పించారు. హెరిటేజ్ వాక్ అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో పురావస్తు శాఖ, స్థానిక అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలసి శ్రమదానం నిర్వహించి, ఉత్సాహంగా ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అధికారులు మాట్లాడుతూ ఆలయ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అక్కమ్మ ఆలయం ప్రాచీన చరిత్రకు ప్రతీకగా నిలుస్తుందని, భవిష్యత్తు తరాలకు ఈ వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం పురావస్తు శాఖ అధికారులు సహకరించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆలయానికి పూర్వ వైభవం తిరిగి తీసుకురావడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పురావస్తు శాఖ ఏడి స్వామి నాయక్ , తహశీల్దార్ బాలకిషన్ , ఎంపీడీవో సూర్యనారాయణ, పురావస్తు శాఖ అధికారి మహేంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్ , పీడీ లలితమ్మ ,బిజేపీ మండల కన్వీనర్ కావేటి రాము, యువ నాయకులు తలారి హరి ,హిందు దైవ సేవా సంఘం సభ్యులు శ్రీధర్, కిష్టప్ప, ప్రవీణ్ , సతీష్, శివ మాలదారులు , విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ ఏర్పాటుకు అవగాహన

రాయదుర్గం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాయదుర్గం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న మద్యం బార్ నిర్వహణపై మంగళవారం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ శ్రీ నాగ మద్దయ్య జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. రామ్మోహన్ రెడ్డి రాయదుర్గం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బార్ పాలసీలో భాగంగా రాయదుర్గం మున్సిపాలిటీ పరిధికి కేటాయించబడిన ఒక్క బార్ లైసెన్సుకు సంబంధించి ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. బార్ లైసెన్స్‌కు అప్లై చేసుకునే విధివిధానాలు, అర్హతలు, అప్లికేషన్ రుసుము వివరాలు, స్లాబు, ఇతర నిబంధనలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే ఔత్సాహికులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, స్పష్టత కల్పించడం జరిగింది. అర్హులైన దరఖాస్తుదారులు ముందుగా ఎన్‌రోల్ చేసుకొని, రేపటిలోగా అప్లికేషన్లు దాఖలు చేయవలసిందిగా అధికారుల ద్వారా సూచించబడింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ జయనాథ రెడ్డి, రాయదుర్గం ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ నేతలకు రక్షణ కల్పించండి

ఈ హత్య రాజకీయాలు ఇంకెన్నాళ్లు.

వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ.టైగర్ వన్నూర్ స్వామి

శెట్టూరు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త



వైయస్సార్ రాష్ట్ర యస్సి సెల్ జాయింట్ సెక్రటరీ టైగర్ వన్నూర్ స్వామి

కూటమి ప్రభుత్వం అధికారంచేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో దళితులకు ఎమ్మార్పీఎస్ నేతలకు, రక్షణ లేకుండా పోతుంది, రాష్ట్రంలోఎక్కడ చూసినా మాదిగలనే టార్గెట్ చేస్తూ, పార్టీల పేరుతో అతి కిరాతకంగా చంపుతున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను పెద్ద మాదిగ, మాదిగల పెద్దకొడుకును అని చెప్పుకొని, మాదిగల డప్పు కొట్టి, మాదిగల ఓట్లతో గద్దెనెక్కి, మాదిగలను అతి కిరాతకంగా చంపుతున్నారు. గుండమ్మ అనే మాదిగ మహిళపై పొలంలోనేటాక్టర్ ఎక్కించి చంపడం జరిగింది, మరల ఎమ్మార్పీఎస్ నేత, అనంతపురం రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణను జెసిబి ట్రిపర్తో గుద్ధి, కత్తులతో అతికిరాతకంగా నరికి హత్య చేయడం జరిగింది. మరల మంద సల్మాన్ మాదిగను అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది, కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నేత టిఎం రమేష్ మాదిగను అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది, రాష్ట్రంలో దళితులను అడుగడుగునా అస్పృశ్యత, అంటరానితనం దాడులు దౌర్జన్యాలు గ్రామ బహిష్కరణలు చేస్తూనే ఉన్నారు, రాష్ట్రంలో 29 మంది దళిత ఎమ్మెల్యేలు, 4 దళితఎంపీలు, మాదిగహోంమంత్రివర్యులు ఉండి, ఒక్కరు కూడా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై జరుగుతున్న హత్యలు, దాడులు దౌర్జన్యాలు అరికట్టడంలో ఒక్కమాట కూడా మాట్లాడలేదు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొంది, ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా పదవులు అనుభవిస్తూ, ఎమ్మార్పీఎస్ నేతలపై జరుగుతున్న దౌర్జన్యాలు దాడులు గురించిమాట్లాడడంగాని, ఖండించడంగాని జరగడంలేదు. ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై దౌర్జన్యాలు, హత్యలు, అంటరానితనం, కుల వివక్షత, గ్రామ బహిష్కరణల నుండి కాపాడి, రక్షణ కల్పించి, అరికట్టాలని ఎమ్మార్పీఎస్ నేత టీఎం రమేష్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి టైగర్ వన్నూరుస్వామి మాదిగ పత్రికా ప్రకటనలు డిమాండ్ చేయడమైనది.

## అవార్డు గ్రహీతకు చైర్మన్ సన్మానం

లేపాక్షి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఆలయ ఈఓను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి గణతంత్ర దినోత్సవం నాడు ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆలయ కార్యనిర్వాణాధికారి నరసింహమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్, దేవాదాయశాఖ సహాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

## పాడైపోతున్న... పట్టించుకోరా...!



మార్కెట్ యార్డ్ కార్యాలయం

**మొదటి పేజీ తరువాయి....** ధరలు లేకున్నప్పుడు మార్కెట్ యార్డు లోని గోదాముల్లో నిలువ చేసుకొని... ధరలు పలికినప్పుడు గిట్టుబాటు ధరలతో రైతులు అమ్ముకోవ దానికి అవకాశం ఉంటుందని ఈ మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమ మైన ప్రకృతిలో పెను మార్పులు చోటు చేసుకోవడం వల్ల పంట దిగుబడి తగ్గిపోయింది. పండించిన పంటలు ఎప్పటికప్పుడు రైతులు పొలాల వద్దనే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్ యార్డు బోసిపోయాయి... అన్నదాతలు తగ్గారు... అద్దెకు గోదాములు ఇచ్చారు అన్నదాతల కోసం రూ కోట్లు వ్యయంతో నిర్మాణం చేసిన గోదాములు పంట దిగుబడి తగ్గడంతో... రైతుల కోసం నిర్మించిన గోదాములు ప్రభుత్వ నిలువ కేంద్రాలకు, ప్రైవేటు వ్యక్తులకు అద్దెకిస్తున్నారు. మార్కెట్ యార్డ్ కు ఆదాయ వనరులుగా అద్దెలు వస్తున్నాయి. మామిడి దిగుబడి సీజన్లో వ్యాపారులకు అద్దెకివ్వడం జరుగుతుంది. సక్రమంగా హద్దులు వసూలు చేయకపోవడం వల్ల దాదాపు రూ.కోటి రూపాయలు అద్దె బకాయిలు రావాల్సి ఉన్నట్లు సమాచారం. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం దృష్టి కేంద్రీకరిస్తే మార్కెట్ యార్డుకు రావలసిన బకాయి వసూలు రావడంతో మరింత అభివృద్ధి పనులు చేయడానికి దోహదపడతాయి... ప్రస్తుతం అద్దెకు ఉంటున్న భవనాలు ఇవే మార్కెట్ యార్డ్ లో పౌరసరఫరా శాఖ, బ్యాలెట్ బాక్సులు నిలువ గోదాము, ఆర్టీవో ఆఫీస్, కందుల విక్రయ కేంద్రం, ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇవ్వడం జరిగింది. వీటితో పాటు బత్తలపల్లి,రాళ్ల అనంతపురం వద్ద వ్యవసాయ మార్కెట్ తనిఖీ కేంద్రాల ద్వారా ఆదాయ మార్గాలు ఉన్నాయి. ప్రతినెలా రూ. లక్షల ఆదాయం ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు.

## భూ హక్కులకు భద్రత కోసమే...రాజముద్ర పాస్ బుక్కులు

**మొదటిపేజీ తరువాయి....** వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, భూమిని కొనేటప్పుడు తప్పనిసరిగా సర్వే చేయించుకొని, కొనుగోలు చేసిన మేరకే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు, ప్రజలకు సూచించారు. సర్వే చేయకుండా భూమి కొనుగోలు చేస్తే పత్రాల్లో ఉన్న వివరాలకు, భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితికి తేడాలు వస్తాయని తెలిపారు. ఈ సమస్య రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ విస్తృతంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో సర్వేయర్ అందుబాటులో ఉంటారని, సర్వేకు దరఖాస్తు చేసుకున్నప్పుడు నోటీసు జారీ అవుతుందని, నోటీసు రోజున రైతులు హాజరైతే వారం రోజుల్లో సర్వే పూర్తవుతుందని తెలిపారు. సబ్ డివిజన్ సర్వేను 15 రోజుల్లో, నూతన పట్టాదారు పాసు పుస్తకం జారీని 30 రోజుల్లో పూర్తి చేయాల్సిన నిబంధనలు ఉన్నాయని వివరించారు. భూ సంబంధిత సేవలైన సర్వే, మ్యుటేషన్, అడంగల్, 22ఏ చుక్కల భూములు, తదితర పథకాల సేవలు గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా, వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రీసర్వే సమయంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో నోటీసులు జారీ చేసి, రోవర్ సహాయంతో కొలతలు తీస్తారని, వచ్చిన విస్తీర్ణ వివరాలను సంబంధిత రైతులకు తెలియజేస్తారని చెప్పారు. ముఖ్యంగా సర్వే సమయంలో హద్దులు కొలిచేటప్పుడు రైతులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ భూ రికార్డుల పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల వల్ల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, తహశీల్దారు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రయాణికులకు ఇబ్బంది ఉన్న పట్టించుకోని అధికారులు

రైల్వే అధికారుల అండదండలతో తొలగించిన షాపులు తిరిగి నిర్మాణం..

రైల్వే జీఎం స్థాయి అధికారి వీటిపై దృష్టి పెట్టండి.

ప్రయాణికుల విన్నపం..

గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 03: ప్రభాతవార్త



తొలగించిన షాపుల

దక్షిణ మధ్య రైల్వే లో గుంతకల్లు రైల్వే అతిపెద్ద రైల్వే స్టేషన్ పలు రైల్వే స్టేషన్లను సుందరీకరణంగా, ఆధునికరంగా సౌకర్య వంతంగా అభివృద్ధి చేస్తుంటే గుంతకల్ రైల్వే అధికారులు గుంతకల్లు రైల్వే స్టేషన్ కు వెళ్ళు దారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్న ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తించి గత కొన్ని రోజుల క్రితం రైల్వే స్టేషన్ కు వెళ్ళు దారి రోడ్డుకు అనుకొని ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండడంతో అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్న షాపులను తొలగించారు. యాక్సిడెంట్లు, అతిపెద్ద వాహనాలు రైల్వే షెడ్ కు మరియు సిగ్నెలింగ్ కేబుక్ , స్క్రాప్, ఇలా ఎన్నో వాహనాలు రైల్వేకు వస్తున్న విషయం గుర్తుంచిన కూడా అధికారులు మరల నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే రైల్వే ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం. ఒకపక్క షాపింగ్ మాల్స్ మరోపక్క మద్యం షాపులు, హోటల్. చిన్న షాపులు రోడ్ కు ఇరుపక్కల ఉన్నందున షాపులు ముందర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు స్టేషను కు వెళ్లాలంటే గంటల తరబడి అక్కడ చిక్కుకునే పరిస్థితి ఏర్పడింది వాటిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన షాపులను తిరిగి మరల రైల్వే అధికారులు నిర్మించడంతో రైల్వే ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే ట్రాక్ ఆనుకొని దగ్గరగా ఉండటం వలన ప్రమాదం పొంచి ఉన్నట్లు సమాచారం. రైల్వే అధికారులు రైల్వేస్టేషన్ వెళ్లి దారులను వెడల్పుచేయాల్సిందిపోయి రోడ్డుకు ఇరువైపులా షాపులకు నిర్మించడం ఇవ్వడం కొందరు అధికారుల కనుసైగల్లో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు స్పష్టంగా అర్థమవుతుందంటూ రైల్వే ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రయాణికుల దృష్టిలోఉంచుకొని రోడ్డువెడల్పు చేయాలని కోరుకుంటున్నారు.

## ప్రతి నెల 5వ తేదీలోపుకి పర్ఫామెన్స్ ఇండికేటర్స్" నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ప్రతినెల 5వ తేదీ లోపు స్వర్ణాంధ్ర పోర్టల్ నందు పర్ఫామెన్స్ ఇండికేటర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుందని సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మధ్యానము 03.00 గంటలకు కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులను ప్రభుత్వము ఇండికేటర్ వారిగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. బి మరియు సి గ్రేడ్లో వున్న జిల్లా శాఖ అధికారులను వారికి సంబందిచిన శాఖలను మెరుగైన గ్రేడ్ సాధించి పురోగతి వైపు నడిపించాలని జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సూర్య నారాయణ రెడ్డి,సిపిఓ విజయ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా గురు సిద్దావధూతల వారి రథోత్సవం

- భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు
- భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త





గురు సిద్దావధూతల రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, ప్రత్యేక పూజలు నిర్వహించిన గురుసిద్దావదూతల మూలవిరాట్

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలిసిన గురు సిద్దావధూతల వారి రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘ శుద్ధ విదియ మంగళవారం తెల్లవారుజామున అత్యంత వైభవంగా జరిగింది. గత నెల 1వ తేది నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి జెండా ప్రతిష్టాపన, భగళాముఖీ అమ్మవారిపూజ, నంది కోలాటములతో గంగనీటి ఊరేగింపు, ఆలూరు గురుసిద్దేశ్వరస్వాముల వారి జీవ సమాధి నుండి తీర్థమును తీసుకొచ్చిన అనంతరం మంగళవారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురుమహాలింగప్ప స్వామివారు ఆధ్వర్యంలో భవిశత్తును తెలిపే కార్ణీకం చెప్పే కార్యక్రమం జరిగింది. అనంతరం భగళాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, గ్రామ సర్పంచ్ వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఈ ఏడాది రైతాంగానికి అనుకూలమైన వాతావరణం :** ఈ ఏడాది రైతాంగానికి అనుకూలమైన వాతావరణం ఉంటుందని గురు మహాలింగప్ప తెలిపారు. రథోత్సవం అనంతరం ఆయన ఆలయంలో భవిష్యవాణి (కార్ణీకం) తెలిపారు. ఎర్రనేలలు, నల్లరేగడి నేలల్లో పంటలు బాగుంటాయని, రూపాయికు 60 పైసల పంట ఎవరి అదృష్టం కొద్ది బాగా పండుతుందన్నారు. పంటలకు చీడపీడలు, రోగాల బాధలు ఉంటాయన్నారు. నెల రోజులు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని, కొన్ని చోట్ల అతివృష్టి, కొన్నిచోటల్లు అనావృష్టి ఏర్పడుతుందన్నారు. ఎర్ర ధాన్యం దిగుబడి బాగుంటుందని, పండిన పంటలకు గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. మనుషులకు రోగ బాధలు ఉంటాయని కార్ణీకం చెప్పారు.

## సద్దా శివకు...రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం మీడియా కో ఆర్డినేటర్ బాధ్యతలు

- ప్రకటించిన కన్వీనర్ గుత్తి త్యాగరాజు

గోరంట్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఎంపికైన సద్దా శివ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం మీడియా కోఆర్డినేటర్‌గా గోరంట్లకు చెందిన సద్దా శివను నియామిస్తూ కన్వీనర్ గుత్తి త్యాగరాజు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. దేవాంగ సమాజంలో సార్థక చర్చకు దారి తీస్తుందని, సీనియర్ జర్నలిస్ట్‌గా అనుభవం, బాధ్యత, విలువల పట్ల నిబద్ధత కలిగిన సద్దా శివ సేవలు దేవాంగ సమాజానికి అత్యంత అవసరమని కన్వీనర్ గుత్తి త్యాగరాజు స్పష్టం చేశారు. నేటి కాలంలో మీడియా పాత్ర కేవలం వార్తల ప్రచారం వరకే పరిమితం కాకుండా సమాజాన్ని చైతన్యపరచడం, సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, బాధ్యతాయుతమైన ఆలోచనలకు దారితీయడం వరకూ విస్తరించిందని ఈ నేపథ్యంలో, విలువలతో కూడిన సమాచారాన్ని సమాజానికి చేరవేసే జర్నలిజం అవసరం మరింత పెరిగిందని సద్దా శివ తన జర్నలిస్ట్ ప్రయాణంలో ఇదే మార్గాన్ని అనుసరిస్తూ, నిజనిష్ఠ, సమతుల్యత, ప్రజాపక్ష దృక్పథంతో విశ్వసనీయతను సంపాదించారని దేవాంగ సమాజానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను సమగ్రంగా ప్రతిబింబిస్తూ అవగాహన పెంపొందించే సమాచారాన్ని అందించడం, యువతలో బాధ్యతాయుత ఆలోచనలను నాటడం, సమసమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయడం ఇవి మీడియా విభాగం ముందున్న ప్రధాన కర్తవ్యాలన్నారు. ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించే సామర్థ్యం సద్దా శివకు ఉందన్నది సందేహాతీతం. మీడియా ఒక వేదిక మాత్రమే కాదు దిశ చూపే దీపం. ఆ దీపం వెలుగు విలువలతో నిండినప్పుడే సమాజం ముందుకు సాగుతుందన్నారు. మీడియా కోఆర్డినేటర్‌గా సద్దా శివ నియామకం ద్వారా దేవాంగ సమాజానికి అదే వెలుగు మరింత స్పష్టంగా ప్రసరించనుందన్నారు. సమాజ హితం, సమసమాజ శ్రేయస్సే లక్ష్యంగా సాగే ఈ ప్రయాణం సార్థక ఫలితాలను ఇస్తుందనే నమ్మకం ఉందన్న ఆశాభావాన్ని గుత్తి త్యాగరాజు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సద్దా శివ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి తనకు రాష్ట్ర అభ్యుదయ దేవాంగ సేవ సంఘం మీడియా కోఆర్డినేటర్‌గా నియమించిన సంఘం అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేశారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఖచ్చితంగా దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కోసం నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సౌజన్యంతో కేజీబీవీ అదనపు గదుల నిర్మాణం

69.30 లక్షల రూపాయలు నిధులతో అభివృద్ధి పనులు

శరవేగంతో పనులను నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ రామకృష్ణ.



శరవేగంతో కేజీబీవీ స్కూల్ అదనపు గదులు నిర్మాణం.

రొద్దం. ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో కేజీబీవీ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతంగా కాంట్రాక్టర్ రామకృష్ణ నిర్మాణం పనులను చేపడుతున్నాడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సౌజన్యంతో 69.30 లక్షల రూపాయల నిధులతో అదనపు గదుల నిర్మాణం జరుగుతున్నడంతో ఎస్ ఓ నాగరత్న సిబ్బంది పాఠశాల కళాశాల పిల్లలు హర్షం వ్యక్తం చేశారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేజీబీవీ విద్యార్థులకు అదనపు గదుల కోసం ఎస్ఎస్ఏ శాఖ ద్వారా 69 . 30 లక్షల నిధులను మంజూరు చేసింది బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవిత ఎప్పటికప్పుడు పాఠశాల గదుల కాంపౌండ్ వాల్ చదువుకునే బుక్స్ బ్యాగులు భోజనాలు ప్రతి ఒక్క అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేయడమే కాకుండా పిల్లల సౌకర్యార్థం అదనపు గదుల కోసం నిధులు మంజూరు చేయడంపై కాంట్రాక్టర్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేసాడు కేజీబీవీ స్కూల్లో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు 200 మంది విద్యార్థినులు జూనియర్ కళాశాలలో 80 మంది విద్యార్థినిలు ఉన్నారని అదనపు గదుల నిర్మాణం పూర్తి అయితే విద్యార్థులు సమస్యలు తిరుతాయని పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

03ATP03_03ATP03.qxd 03-02-2026 PM 10:50 Page 1



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



లబ్దిదారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ 13,02,341 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. పేదలకు అనుకోకుండా ఏదైనా ఆపద మొదలైతే రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవినిలా ఆదుకుంటుందని ఆమె తెలిపారు.

# ఘనంగా ఏడిసిసి బ్యాంకు ఏర్పాటు దినోత్సవం

- కేక్ కట్ చేసిన ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



కేక్ కట్ చేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

జిల్లా ఎన్టీఆర్ సహకార భవనంలో మంగళవారం జిల్లాల కేంద్ర సహకార బ్యాంకు ఏర్పడి 108వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా ఏర్పాటు దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా బ్యాంకు సిఇఒ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డికి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో సహకార బ్యాంకు ఫిబ్రవరి 3, 1919లో ఏర్పాటు చేయడం జరిగిందని, నేటితో 108 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున బ్యాంకు సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, సిఇఒ సురేఖరాణి, బ్యాంకు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ లీడర్ రమేష్ హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

దళితులపై దాడులు ఆగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో రాజకీయ న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడిపై జరిగిన అమానుషంను, అతని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ట్రాక్టరుతో గుద్ది, రాడ్లతో దాడి చేసిన హత్య చేయడం జరిగిందన్నారు. ఈ ఘటన దళితులపై జరుగుతున్న దాడులకు పరాకాష్టగా మారిందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిననిందితులను వెంటనే గుర్తించి నాన్ బెల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.చిన్న పెద్దన్న, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ, జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పకీరప్ప, కుల్లాయప్ప, రాజు, సత్యమయ్య, సంజీవులు, రామకృష్ణ, మురళి, రామాంజనేయులు, ఓబులేసు, అనిల్, ముత్యాలు, మహిళ నాయకురాలు కుల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరు

- దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పరందామరెడ్డి



పోలీసులకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

దాడులతో వైఎస్ఆర్సిపి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని ఆ పార్టీ మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి పేర్కొన్నారు. దాడులకు పాల్పడేవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసిపి శ్రేణులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అండగా ఉంటామని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్, ఎన్‌వి.నారాయణ, ఉల్లికల్లు వెంకటనారాయణ, బండి శ్రీనివాసులు, చెన్నంపల్లి నర్సయ్య, బంగారు ఆలీ, శివపురం వెంకటప్ప, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, ఎల్.నాగరాజు, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, నవీన్‌కుమార్, చింటు, వెంకటప్ప, రామకృష్ణరెడ్డి, ఆదిశేషయ్య, మల్లికార్జునరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ముగిసిన ఫ్యాషన్ టూర్..

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

2100కు పైగా హాజరైన ప్రభావవంతమైన శ్రోతలను, మూడు నగరాల్లో ఆకట్టుకున్న బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, డిజైనర్లు, సెలబ్రిటీలు, సాంస్కృతిక టేస్ట్‌మేకర్లు, ఫ్యాషన్ లీడర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు ఇంకా మీడియాలల సమ్మేళనాన్ని జాగ్రత్తగా కూర్చి ఆతిథ్యం వహించింది. తద్వారా స్థాయిని సాంస్కృతిక గమ్యానికి మించిన ఉన్నత స్థానానికి పటిష్టపరుచుకుంది. టూర్ పరిసమాప్త మైన తరుణంలో, అద్భుతమైన షోకేసులకు నిర్వహించింది. మార్గదర్శకత్వం కోసం ఫ్యాషన్ ఎదురుచూస్తూ కూర్చోలేదన్న స్పష్టమైన ఉద్దేశ్యాన్ని ఇది స్థాపించింది. ఫ్యాషన్లో దిశను నిర్దేశిస్తూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్లో ఇది ముందుకు కదులుతుంది.

# వార్డెన్ల పనితీరుపై సర్వే చేస్తున్న ప్రభుత్వం..!

- విద్యార్థుల తల్లిదండ్రులకు ఐవిఆర్ఎస్ కాల్స్
- 50 శాతానికి పైగా వ్యతిరేకంగా సమాధానం ఇస్తున్న తల్లిదండ్రులు
- అలాంటి వార్డెన్లకు మెమోలు జారీ చేసిన అధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్ల పనితీరుపై కూటమి ప్రభుత్వం సర్వే చేస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఐవిఆర్ఎస్ ద్వారా కాల్స్ చేస్తుంది. వార్డెన్ల పనితీరుపై 50 శాతానికి పైగా వ్యతిరేకంగా సమాధానం ఇస్తున్నారు. అలాంటి వార్డులకు అధికారులు మెమోలు జారీ చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ 50, ఎస్టీ 3, బీసీ55 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మూడో తరగతి నుండి డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదువుతున్న వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ హాస్టల్స్ ను మెరుగుపరచడానికి అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా వార్డెన్ల పనితీరుపై సర్వే చేస్తుంది. హాస్టల్స్ లో వసతి పొందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వము ఐవిఆర్ఎస్ కాల్స్ చేసి మీ పిల్లలు చదువుతున్న హాస్టల్స్ లో మెనూ ఎలా ఉంది?, వార్డెన్ల పనితీరు ఎలా ఉంది..?, హాస్టల్ పరిశుభ్రత, త్రాగునీరు ఎలా ఉంది..? ... బాగుంటే ఒకటి నొక్కండి... బాగా లేదంటే రెండు నొక్కండి అని కాల్స్ ద్వారా సర్వే చేస్తున్నారు. అయితే గత ఏడాది డిసెంబర్ నెలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఐ విఆర్ఎస్ కాల్స్ రావడం జరిగింది. అలా ఎస్సీ హాస్టల్స్ లోని 33 మంది వార్డెన్లకు 50 శాతానికి వ్యతిరేకంగా విద్యార్థుల తల్లిదండ్రులు సమాధానం ఇచ్చారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఇన్ ఛార్జ్ డీడీ కుష్బూ కొఠారి గత నెల 22న మెమోలు జారీ చేసింది. అదేవిధంగా జిల్లాలోని బీసీ హాస్టల్స్ లోని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఐవిఆర్ఎస్ కాల్స్ రావడం జరిగింది. 50 శాతానికి పైగా వార్డెన్లకు వ్యతిరేకంగా సమాధానాలు వచ్చాయి. దీంతో అదేరోజు జిల్లాలోని బీసీ హాస్టల్స్ వార్డెన్ అందరికీ డీడీ మెమోలు జారీ చేయడం జరిగింది. మెమోలు తీసుకున్న వార్డెన్లు సమాధానాలు కూడా రాసి ఇచ్చారు. ఇలా ప్రతినెల విద్యార్థులు తల్లిదండ్రులకు ఐవిఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. దీంతో వార్డెన్లు హడలెత్తుపోతున్నారు. అయితే ఇకనుంచి అయినా వార్డెన్లు తమ పనితీరును మార్చుకుంటారా..? లేదా..? అన్నది వేచి చూడాల్సిందే.

# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు

- రాప్తాడు సీఐ శ్రీహర్ష

రాప్తాడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



దుష్ప్రచారాలు చేస్తున్న వారిని అరెస్టు చేసిన దృశ్యం

ఇటీవల సోషల్ మీడియాలో గంజాయి మత్తులో విద్యార్థులు" అనే క్యాప్షన్‌తో విస్తృతంగా ప్రచారం జరుగుతున్న వీడియోలపై పోలీసులు స్పందించారు. ఈ విషయంలో ఎక్కడా విద్యార్థులు గంజాయి సేవించినట్లు గానీ, మత్తు పదార్థాలు వినియోగించినట్లు గానీ ఎలాంటి ఆధారాలు లేవని రాప్తాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీహర్ష స్పష్టం చేశారు.

తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల కొంతమంది విద్యార్థులు వాహనాలు నడిపిన విషయం తప్ప, గంజాయి వినియోగానికి సంబంధించి నిర్ధారణ అయ్యే సమాచారం ఏదీ లేదన్నారు. అయినప్పటికీ సోషల్ మీడియాలో పోలీసుల నిర్లక్ష్యాన్ని ఆరోపిస్తూ, విధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, తప్పుడు సమాచారం ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఈ మేరకు సంబంధిత వారిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేయడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నేరమని, ఇలాంటి చర్యల వల్ల సమాజంలో గందరగోళం ఏర్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, అధికారులపై అవాస్తవ ఆరోపణలు చేయడం నేరమని, అటువంటి చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మీడియా వేదికల్లో వార్తలు ప్రచారం చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని, మీడియా ప్రతినిధులు కూడా చట్టానికి లోబడి పనిచేయాలని సూచించారు. తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే 94 బిఎన్ఎస్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సమాచారం ద్వారా ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాన్ని అతిక్రమించిన వారికి ఎవరికీ మినహాయింపు ఉండదని సీఐ శ్రీహర్ష స్పష్టం చేశారు.

# రైతు సేవకేంద్రాన్ని తనిఖీ చేసిన పశువైద్యాధికారి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రికార్డులను తనిఖీ చేస్తున్న డాక్టర్ ఏవి రత్నకుమార్

బుక్కరాయసముద్రం మండలం, నార్పల మండలం లోని రైతుసేవా కేంద్రాల్లో పనిచేయుచున్న పశు వైద్య సహాయకుల పని తీరును మంగళవారం డాక్టర్ ఏవి రత్న కుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల, బుక్కరాయ సముద్రం-4ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ రైతు సేవా కేంద్రంలో పని చేయుచున్నా సరస్వతి పశు వైద్య సహాయకుల పనితీరును సమీక్షించడం లో భాగంగా ప్రతి సంవత్సరం ఒకసారి అందరూ పశు వైద్య సహాయకుల పని తీరులో ప్రగతి విశ్లేషించుటకు తప్పని సరిగా పూర్తి తనికి (డీటెయిల్డ్ ఇన్స్పెక్షన్) చేయవలసిన అవసరం ఉంటుంది. అందులో భాగంగా ఈ తనిఖీచేశామన్నారు. పలు రికార్డులను పరిశీలించి వారి పనితీరు పట్ల సంతృప్తి చెందడమైనదన్నారు.

# ముగిసిన శ్రీ కొండమీదరాయుని బ్రహ్మోత్సవాలు



గ్రామంలో ఊరేగుతున్న శ్రీ కొండమీదరాయుడు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ కొండమీదవేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు మాఘశుద్ధ అష్టమి ఆదివారం నుండి ప్రారంభమై మాఘ శుద్ధ బహుళ విధియ మంగళవారం వరకు దాదాపు 11 రోజులు శ్రీవారు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా మంగళవారం తీర్థవాది వసంతోత్సవము, ముగిసిన తరువాత శ్రీ కొండమీదవేంకటరమణస్వామి మంగళ వారం సతీసమేతంగా హంస వాహనం పై భక్తులకు దర్శనమి ఇచ్చారు. ఉభయ దాతలు ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో మంగళ వాయిద్యాల నడుమ పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్బంగా శ్రీ వెంకటేశ్వరస్వామి, శివుడు, రాముడు, హనుమంతు ని ప్రత్యేక వేషధారణలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యలకు, గ్రామ పెద్దలకు, వివిధశాఖల అధికారులకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటీవ్ అధికారి సాకే రమేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసిపికి లేదు

- జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్..

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదని, వైసిపి ప్రభుత్వంలో దేవాలయాలపై జరిగిన దాడిని ఇంకా రాష్ట్ర ప్రజలు ఎవరు మరిచిపోలేదని జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డు కల్తీ జరగలేదని వైసిపి బుకాయిస్తున్నా.. ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై దుమ్మెత్తి పోయాలని వైసీపీ నాయకులు ఎన్ని పాట్లు పడినా.. ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తిరుమల లడ్డు కల్తీ చేసి అ ఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసిపికి పుట్టగతులు లేకుండా పోతాయని విశ్వనాథ్ స్వామి అన్నారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

- ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్



కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పామిడి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త

కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనావుందని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి పిహెచ్‌సీలో మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందటం ద్వార వైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. స్పర్శలేని గుధుమ రంగు మచ్చలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని నిర్లక్ష్యం చేయటం ద్వార అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందన్నారు. డిపిఎంఒ రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, ముక్కు దూలం కుంగిపోవటం, చేతులు పాదాల్లో పుండ్లు వంటి లక్షణాలు కుష్టు వ్యాధిగా నిర్మూలించవచ్చని వివరించారు. కుష్టు వ్యాధిని నిర్మూలించటానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యాధిగ్రస్థులను చులకనగా చూడకుండా ఆప్యాయంగా మాట్లాడటం ద్వార వారిలో ఆత్మస్థైర్యం కలుగుతుందని తెలియజేశారు. సూపర్‌వైజర్ శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ పోలియో, మచూచిని నిర్మూలించినట్లే కుష్టు వ్యాధిని ముందుస్తు జాగ్రత్తలతో తరిమికొట్టవచ్చంటూ మండలంలోని ప్రతి పంచాయతీని కుష్టు రహిత సమాజంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ చెవిలో టిడిపి ఫ్లవర్ బొకే..!

- ఎన్నోన ఏళ్లు హంద్రీనీవాకు నీళ్లు బాగా వచ్చాయి
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.రమణ ధ్వజం

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో



కె.వి.రమణ

జిల్లా టీడీపీ నేతలు చంద్రబాబుచేతిలో ఫ్లవర్ బొకే పెట్టి రాయలసీమ చెవవిలో ఫ్లవర్ బొకే పెట్టారని హంద్రీనీవా నుంచి ఎన్నో ఏళ్లు నీరు బాగా అనంతపురం వచ్చాయని, హంద్రీనీవా పనుల్లో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఏదో చేశామని పొగడ్తలకు పోతున్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, జలవనరుల శాఖ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి ఫ్లవర్ బొకేను ఇచ్చి రాయలసీమ ప్రజల చెవిలో ఫ్లవర్ బొకే పెట్టారని చర్చించుకుంటున్నారని ఆయన అన్నారు. హంద్రీనీవా విస్తరణ లైనింగ్ పనులకు 3,850 కోట్లు మంజూరు చేసి వాటిని వందరోజుల్లో ఖర్చు చేసి 40 టీఎంసీల నీటిని తెచ్చారని చంద్రబాబు చేతిలో ఫ్లవర్ బొకే పెట్టారని ఆయన ఆరోపించారు. ఎన్టీఆర్ 40 టీఎంసీల సామర్థ్యంతో రూపొందించిన హంద్రీనీవాను సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ఐదు టీఎంసీల మంచినీటి ప్రాజెక్టుగా మార్చిన విషయాన్ని రాయలసీమ ప్రజలు మరి చ్రిపోలేదన్నారు. అలాంటి ముఖ్యమంత్రి నేడు ఉన్నఫలంగా 3,850 కోట్లు హంద్రీనీవాకు కేటాయించినప్పుడు ఇందులో ఏదో మతలబు ఉందని రాయలసీమ ప్రజలు అనుకుంటున్నారని ఆయన చెప్పారు. రాయలసీమ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా అతిపెద్ద కుంభకోణం జరిగి పోయిందని, హంద్రీనీవా మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండిపోయిందన్నారు. హంద్రీనీవాకు 2019-20లో 30 టీఎంసీలు, 2020-21లో 35 టీఎంసీలు 2022-23లో 40 టీఎంసీలు 2023-24లో 47 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయని కెవి.రమణ వెల్లడించారు. 3,850 కోట్లు ఖర్చు పెట్టి మొదటి దశ కాలువ వెడల్పు పనులు పూర్తి చేసి రోజుకు 3850 క్యూసెక్కులు నీరు తెచ్చామని చెబుతున్నదే నిజమైతే 3 రోజులకు ఒక టీఎంసీ ప్రకారం నెలకు 10 టీఎంసీల నీరు వచ్చి ఉండాలి కదా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. జులై 17వ తేదిన మాల్యాల వద్ద పంపింగ్ ప్రారంభమైందని, జనవరి 31కి నాటికి ఆరున్నర నెలలు పూర్తి అయిందని, అంటే 195 రోజులు గడిచిపోయిన దానికి 65 టీఎంసీల నీరు వచ్చి ఉండాలి కదా, మరి 45 టీఎంసీల నీరు ఎందుకు వచ్చినట్లు కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసి కాలవ వడల్పు చేశారా, లేక శుభ్రం చేశారా అని ఆయన ప్రశ్నించారు. హంద్రీనీవా పనుల్లో జరిగిన అవినీతిని కనుమరుగు చేసేందుకే ఈ పొగడ్తలు, ఈ బొకేలు అని ఆయన ఆరోపించారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా విస్తరణ వల్ల జల సంరక్షణ జరిగిందని, ప్రధాన మంత్రితో కూడా చెప్పించడం దారుణమన్నారు. ఒక ఎకరాకు నీరు ఇవ్వకుండా పండిన ఏ పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ ఇవ్వకుండా రైతులను రారాజులుగా రాయలసీమను కోన సీమగా మార్చేసినామని చెబుతుంటే రాయలసీమ రగులుతోందని ఆయన అభిప్రాయ పడ్డారు. హంద్రీనీవా విస్తరణ, లైనింగ్ పనుల్లో చేసిన పాపం ఇంతటితోపోదని, అవినీతికి పాల్పడి రైతుల నోళ్లు కొట్టిన వీరు భవిష్యత్తులో కటకటాలపాలు కాక తప్పదని, రైతులు ఆక్రోశం వెల్లగక్కుతున్నారని కెవి.రమణ ఆరోపించారు.

# అటవీశాఖ రేంజ్ ఆఫీసర్‌కు వినతి పత్రం

నార్పల ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నార్పల మండలం బొందలవాడ గ్రామములో సోమవారం నాడు క్రూరమృగాల దాడిలో ముగ్గురు రైతులు గాయపడ్డారని, ఇప్పటివరకు ఆ క్రూర మృగాల ఆచూకీ తెలియకపోవడంతో బొందలవాడ గ్రామ రైతులే కాకుండా పరిసర గ్రామాల రైతులు మరియు ప్రజలు ఆందోళన చెందుతున్నారని వీలైనంత త్వరగా ఆ మృగాన్ని కనిపెట్టి బంధించి, రైతులను, ప్రజలను కాపాడాలని బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఆలం వెంకట నరస నాయుడు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శివరామ్ ని కలిసి ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని మంగళవారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శివరామ్ అటవీ శాఖ నుండి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రస్తుతము తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారని ప్రజలు ధైర్యంగా, అప్రమంతంగా ఉండాలని తెలియజేసారు. ప్రజలను అప్రమత్తత చెయ్యడంలో బొందలవాడ గ్రామ పంచాయతీ వారి చొరవను డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ అభినందించారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

ఆత్మకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఆత్మకూరులో గల తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను ఎలా పరిష్కారిస్తున్నారు, ఆదాయ, కుల సర్టిఫికెట్లు మంజూరు, రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఏ విధంగా చేపడుతున్నారు అని తదితర అంశాలపై తహశీల్దార్, రెవెన్యూ అధికారులతో ఆరాదీశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారాన్ని మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కుల, ఆదాయ సర్టిఫికెట్స్ మంజూరుకు సంబంధించిన వీఆర్వో, ఆర్ఐ, తహశీల్దార్ లాగిన్ మంజూరు, రిజెక్టెడ్‌పై దృష్టిసారించాలన్నారు. రైతు పాసుపుస్తకాలు పంపిణీ సజావుగా చేపట్టాని, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా రీసర్వే వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మినాయక్, డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ, ఆర్ఐలు శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

దళితులపై దాడులు ఆగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో రాజకీయ న్యాయం కోసం పోరాడు చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడి పై జరిగిన అవమానిష అతని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులుమాట్లాడుతు. టాక్టరుతో. గుద్ది. రాడ్లతో దాడి చేసిన హత్య చేసిన శిక్షించాలిఈ ఘటన దళితులపై జరుగుతున్న దాడులకు పరాకాష్టగా మారిందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిననిందితులను వెంటనే గుర్తించి నాన్ బెల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితుపై జరుగుతున్న దాడులపై స్పందించాల్సిన దళిత ఎమ్మెల్యేలు హోం మంత్రి మౌనంగా ఉండటంబాధాకరమన్నారు చిన్నపనికి మాలిన విషయాలు పై స్పందించే ప్రభుత్వం దళితులు పట్ల చిత్తశుద్ధి ఉంటే రమేష్ కుటుంబానికి ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ప్రభుత్వ ఉద్యోగం10. లక్షలు డబ్బులు ఇచ్చి రమేష్ కుటుంబం ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఏపీఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు .కేపీ నారాయణస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.యు. చిన్న పెద్దన్న రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు. రమణ. జిల్లాఅధ్యక్షులు చెన్న కేశవులు. ఎమ్మార్పీఎస్నాయకులు. పకీరప్ప. కుల్లాయప్పరాజు. సత్యమయ్య. సంజీవులు .రామకృష్ణ. మురళి. రామాంజనేయులు. ఓబులేసు. అనిల్ . ముత్యాలు. మహిళనాయకురాలు కుల్లయమ్మ. పాల్గొన్నారు

# తరిమెల తల్లీ కొడుకు హత్యలు

- దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలి

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా శింగనమల మండలం తరిమెల గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ మరియు ఆమె కుమారుడు చిన్నాలు పై జరిగిన పాశవిక హత్యలను సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ తీవ్ర ఆగ్రహంతో ఖండిస్తున్నది. ఒక మహిళా కార్మికురాలు, పిల్లల భవిష్యత్తు కోసం సేవలందించే అంగన్వాడీ టీచర్, ఆమె కుమారుడితో కలిసి ఇంత అమానుషంగా హతమార్చబడటం సమాజం మొత్తాన్ని కుదిపేసే ఘటన. ఇది సాధారణ నేరం కాదు, గ్రామీణ సమాజంలో పెరుగుతున్న హింసాత్మక సంస్కృతి, చట్టంపై భయం తగ్గిపోవడం, నేరగాళ్ల దౌర్జన్యానికి ఇది ఘోర ఉదాహరణ. ప్రాథమికంగా ఆస్తి తగాదాలు ఉన్నట్లు సమాచారం వస్తున్నప్పటికీ, ఇంత క్రూరత్వంతో ప్రాణాలు తీశారంటే దాని వెనుక ఉన్న అసలు శక్తులు ఏమిటో పూర్తిగా వెలికితీయాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల ప్రభావం పెరిగి యువతను హింస వైపు నెడుతున్న పరిస్థితులను నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయనే అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా ఉన్నాయి. ఈ కోణాన్ని పోలీసులు నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర దర్యాప్తు చేసి నిజాలను ప్రజల ముందుంచాలి. దుండగుల నేరచరిత్ర, వారి వెనుక ఉన్న సంబంధాలు, కుట్ర కోణాలు ఏవైనా ఉన్నాయా అన్నది పూర్తిగా బయటపెట్టాలి. ఈ కేసులో నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించి రక్షణ కల్పించాలి. గ్రామాల్లో మహిళా కార్మికులు, అంగన్వాడీ సిబ్బంది భయభ్రాంతులకు గురికాకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి. లేకపోతే ప్రజల్లో ఆగ్రహం మరింత ఉధృతం జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ ఈ సందర్భంగా చెప్పారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు అంశంపై సమావేశం

గార్లదిన్నె, ఫిబ్రవరి 04,ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు అంశంపై గార్లదిన్నె మండల కేంద్రంలోని మర్తాడు రోడ్డు టీ కన్వెన్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు హాజరవుతారని మండల కన్వీనర్ రంగనాయకులు (పాండు) తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్‌అభిమానులు పాల్గొనాలని కోరారు.


**CHANGE OF NAME**

I, POGAKU SWATHI DEVI (old Name) W/O POGAKU JAYARAMIREDDY, R/o 1/37, VEMULAPALLI(V), YELLANUR(M), ANANTAPUR(D), AP-515414. I changed my name to POGAKU SWATHI, Hence forth, I will be known as **POGAKU SWATHI W/o POGAKU JAYARAMIREDDY**.

**CHANGE OF NAME**

I, Anupama Megha (Old Name) W/o Gandluri Venkatesh Babu, Residing at D.No. 28-4-13, Vincent Ferrar Nagar, 7th Cross, Anantapur City & Anantapur Dist. A.P. 515 001, I have changed my name from ANUPAMA MEGHA (Old Name) to **ANUPAMA MANJUNATHA** (New Name) hence forth My Name being called as **ANUPAMA MANJUNATHA** for all purposes.

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **359 to 364/General Funds/2025-26/TO** |
| 2. | Scope of work | Providing CC Road, Retaining Wall and Box culvert in Bhavani nagar 9th Division Khaja Nagar 5th Division and in 20th Division |
| 3. | No. of Works | **6 Nos.** |
| 4. | Estimate Cost Ranging | **Rs. 9.00 to 60.00 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

04ATP13_04ATP13.qxd 03-02-2026 PM 10:51 Page 1



# ప్రజా మద్దతుతో ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకుందాం..

**రాంజీ పథకానికి బాబు మద్దతు తెలపడం ఒక దుర్మార్గం**

**కనీసం 52 రోజులు పని కల్పించలేని అసమర్థ పాలన చంద్రబాబుది**

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి**



ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా కొత్తచెరువు నెహ్రూ సర్కిల్ నందు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల.

కొత్తచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త.

కరువు ప్రాంతాల్లో వలసలు నివారించి నిరుద్యోగులకు ఉపాధి లేని ఎంతోమందికి ఆసరాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బీవీ రాంజీ గా పేరు మార్చి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కూని చేస్తుందని బిజెపి సర్కార్ పై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఇరుచుకుపడ్డారు ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర లో భాగంగా రెండవ రోజు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల వి చ్చేశారు. ఆమె చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ పాదయాత్రకి ప్రజలు , ఉపాధి హామీ కూలీలు మహిళలు రైతులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు ఇతరులు ఆమె కి బ్రహ్మరథం పట్టారు. పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట సత్యం, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కే ఎం షాన్ వాజ్, నియోజకవర్గ సమన్వయకర్త డి.మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లం నజీర్ మారాల ఓబులేసు, పుట్టపర్తి గంగాద్రి తదితరులు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలుకారు. అనంతరం నెహ్రూ సర్కిల్ నందు సభా వేదిక ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలకి గుండెల్లో నిలిచే పోయే పథకాలు ఉచిత విద్యుత్తు, 108, ఉపాధి హామీ తదితర పథకాలను ప్రారంభించారు. కరువు ప్రాంతమైన శ్రీ సత్య సాయి జిల్లా బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2, 2006వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ను ప్రారంభించి ఇప్పటికీ 20 సంవత్సరాలు పూర్తయింది అన్నారు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయగా ఈ పథకానికి మంచి స్పందన రావడంతో దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ పథకంలో అమలు చేయడం జరిగిందన్నారు. అలాంటి పథకానికి కేంద్ర ప్రభుత్వం విధివిధానాలు మార్చి ఆ పథకాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందన్నారు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి బి.వి.రాంజీ పేరు పెట్టడం ఒక సిగ్గుచేటు అన్నారు, అంతేకాకుండా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకంను పూర్తిగా కాంట్రాక్ట్ చేతుల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పార్లమెంటులో ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు మద్దతు ఇవ్వడం జరిగింది, కూటమి ప్రభుత్వం 18.5 లక్షల జాబు కార్డులు తొలగించి ఉపాధి హామీ పథకాన్ని కునీ చేస్తున్నారన్నారు, వైయస్సార్ పాలనలో కోటి పది లక్షల జాబ్ కార్డులు ఉండేవి , రెండు కోట్ల మందికి పైగా ఉపాధి పొందేవారు ఒక్కొక్క కుటుంబంలో కనీసం ఇద్దరు చొప్పున లబ్ధి పొందారు, ప్రజలకు బాసటగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని దీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమానికి చేయి చేయి కలిపి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం అన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షపాతి

**-హంద్రీనీవా కాలువ ద్వారా 6 లక్షల ఎకరాలకు నీరందించాము**

**-ఓర్వలేని వైసీపీ నాయకులు అభాండాలు వేస్తున్నారు -ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 19 నెలలకే కాలువ విస్తరణ పనులు పూర్తిచేసి 6 లక్షల ఎకరాలకు నీరు అందించామన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి.కొట్టాల, పాత కొత్తచెరువు గ్రామాల వద్ద హంద్రీనీవా కాలువను సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 550 కిలోమీటర్ల విస్తరణ పనులకు గాను 3,780 కోట్లను వెచ్చించడం జరిగిందన్నారు. గతంలో 2 వేల క్యూ సెక్కులు ఉన్న నీటి సామర్థ్యాన్ని ప్రస్తుతం 3,850 క్యూసెక్కులకు పెంచామని పేర్కొన్నారు. దీంతో రాయలసీమలోని కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల పరిధిలోని 6 లక్షల ఎకరాలకుపైగా సాగునీరు, 30 లక్షల మందికిపైగా తాగునీరు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాయలసీమ పరిధిలోని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఆదుకునే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఓర్వలేని వైసీపీ నాయకులు అనవసరపు అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఈనెల 5న ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చిన వైసీపీ నాయకులకు సిగ్గుండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, జెడ్పిటిసి కదిరప్ప, కూటమి నాయకులు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మర్రిమాను ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుందాం

**- ఉత్సవాలను ప్రపంచానికిచాటి చెబుదాం - సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రపంచంలో గుర్తుండి పోయేలా ఏడాది నిర్వహించాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని గూటిబైలు గ్రామం అతిథి గృహం మంగళవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో ఉత్సవ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇప్పటి వరకు ఈ ఉత్సవానికి ఎంత మంది హాజరవుతారు, ఈ ఉత్సవాలు ఎలా జరుగుతాయి, ఎన్ని రోజులు జరుగుతాయి అనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అధికారులను సమన్వయం చేసుకుని ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఘనంగా జరుపుకోవాలని మీరందరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నోట తిమ్మమ్మ మర్రిమాను అభివృద్ధి చేయాలని ఆయన సంకల్పంతోనే ఈ ఏడాది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రపంచంలోనే గుర్తుండి పోయేలా చేయాలన్నారు. గతంలో లాగా రహదారి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేయడం వసతులు కల్పించడంలో మంచి గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ విచ్చేసిన భక్తులకు ఎలాంటి అన్నదాన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారని ఈవిషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తానే హాజరైన భక్తులకు, పర్యాటకులకు అన్నదాన ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి, ఆర్డిఓ వివిఎస్ శర్మ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, డిఎల్‌డిఓ వెంకటరత్నం, తహశీల్దార్ దేవేందర్ నాయక్, ఎంపిడిఓ పార్థసారధి, డిపో మేనేజర్ మైనుద్దీన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ నాగేంద్రర నాయక్, సిడిపిఓ రాధిక, డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన ఎంపీ బి.కె, యువనేత సాయికళ్యాణ్

పెనుకొండ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



ఢిల్లీలో మంత్రి లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీ బి.కే.

ఢిల్లీ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి మంగళవారం ఢిల్లీ విమానాశ్రయం నందు హిందూపురం ఎంపీ బి. కె పార్థసారథి,యువనేత బి. కే సాయి కళ్యాణ్ లు పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ను వి ా ం ద ా వ ర ం ం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి, ఎంపీ బి. కె తనయుడు యువనేత బి.కే.సాయి కళ్యాణ్ మరియు సహచర పార్లమెంట్ సభ్యులు సాదరంగా ఆహ్వానించినట్లు పెనుకొండ పట్టణంలోని ఎంపీ బి.కే పార్థసారథి కార్యాలయం నుండి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# తల్లి కొడుకు హత్య ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న తల్లి కొడుకు హత్యల ఘటనా స్థలాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. తరిమెల గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ యల్లమ్మ, ఆమె కుమారుడు చిన్నలను ఆస్తి తగాదాల నేపథ్యంలో సోమవారం రాత్రి హతమార్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ ఘటనాస్థలాన్ని సిఐ కౌలుట్లయ్య, శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్, సాగర్‌లతో కలిసి స్వయంగా పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామస్తులతో ఘటనకు దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ.. ప్రాథమిక సమాచారం మేరకు గత కొంతకాలంగా ఆస్తికి సంబంధించిన తగాదాలు జరుగుతూ ఉండేవన్నారు. సంఘటనా స్థలంలో ఫోరెన్సిక్ ఆధారాలు రక్తపు మరకలు, ఇతర సాంకేతిక ఆధారాలు సేకరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. నింధితులను గుర్తించి తొరితగతిన అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో కూటమి రాక్షస పాలన

**హింసాత్మక ఘటనలు, దాడులతో బయోత్పాతం సృష్టిస్తున్నారు**

**వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరూరు నాగిరెడ్డి**

అనంతపురం , జనవరి 3, (ప్రభాతవార్త బ్యూరో)



పేరూరు నాగిరెడ్డి

రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన కొనసాగుతోందని ప్రతిపక్షాలను లేకుండా భయాందోళనలు హింసాత్మక దాడులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇవి ఎన్నాళ్ళు చెల్లవని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరు నాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆయన మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కూటమిపాలన పై తీవ్రంగా మండిపడ్డారు. కూటమిపాలనలో తప్పులను ప్రతిపక్షాలు ఎత్తి చూపిస్తే భౌతికంగా దాడులు చేయడం ఇళ్లపైన పెట్రోల్ బాంబులతో దాడులు చేసి ప్రాణాల సైతం తీసేందుకు వెనుకాడని టిడిపి నేతల దౌర్జన్య కాండ ను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు జోగి రమేష్ ఇళ్లపై దాడులు ఏమాత్రం మంచిది కాదన్నారు. గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇలాంటి దాడులు ఎక్కడైనా జరిగాయి అని కూడా ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంక్షేమానికి కేంద్ర భద్రతలకు మారుపేరని ఆయన అన్నారు. అయితే కూటమిపాలన వచ్చి రెండేళ్లు పూర్తి అయినా కూడా దాడులు ప్రతిపక్ష నేతల అరెస్టులు ఆక్రమ కేసులు మరియు కక్ష సాధింపులతో కాలం వెళ్ళబుచుతోందన్నారు. ఇలాంటి దుశ్చర్యలు ఎన్నాళ్లు చల్లబోవు అని వాటిని ప్రజలు క్షమించబోరని కూడా ఆయన అన్నారు. వీటిని ఇంతటితో మానుకోకపోతే భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వం మీ పైన ఎలాంటి చర్యల కైనా సిద్ధంగా ఉందని కూడా ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు నేతలు పార్టీలు మరియు సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రభుత్వాలపై తప్పులను ఎత్తిచూపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు. అలాంటి తరుణంలో ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం మరియు భౌతిక దాడులు బయోత్పాతాలు సృష్టించడం ప్రభుత్వాలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్ష నేతల ఇళ్లల పైన మరియు వ్యక్తుల పైన దాడులు కూడా సమంజసం కాదని అన్నారు ఇది ఎంత మాత్రము క్షమించరానిదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరు కూడా ఇలాంటి గడ్డ పరిస్థితిలో ఎదుర్కొనే రోజులు ఉంటాయని అది దృష్టిలో ఉంచుకోవాలని వారికి హితువు చెప్పారు.

# కలెక్టర్ ఆశీస్సులు అందుకున్న గ్రూప్ 1 విజేత

పుట్టపర్తి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



కలెక్టర్ కు మొక్క ను అందిస్తున్న గ్రూప్ I విజేత సురేష్

లేపాక్షి బిసి గురుకుల విద్యాలయంలో విద్య అభ్యసించి, ఇటీవల జరిగిన గ్రూప్ I పరీక్షల లో విజేతగా నిలిచిన వై. సురేష్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ను కలసి ఆశీర్వాదం పొందారు. చిత్తూరు జిల్లా, పి. టీ.ఎం. మండలం కొత్తపల్లె కు చెందిన వై. సురేష్ 2007 లో పదవతరగతి 570 మార్కులతో పాఠశాల టాపర్ గానూ, జిల్లా 3వ ర్యాంకు తో రాణించారు. ఆయన పూల మొక్క, శాలువాతో జిల్లా కలెక్టర్ ను సన్మానించి, ఆశీర్వాదం పొందారు. కలెక్టర్ శ్యాం ప్రసాద్ సురేష్ ను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సురేష్ కు విద్య నేర్పిన గురువులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్, రమణారెడ్డి, రిటైర్డ్ సూపరింటెండెంట్ టీ. వి. రమణ, లేపాక్షి పాఠశాల కమిటీ పూర్వ అధ్యక్షులు పి. రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎల్‌సి, సాగునీటి సంఘాల అధ్యక్షులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





సమావేశానికి హాజరైన హెచ్‌ఎల్‌సి, సాగునీటి సంఘం అధ్యక్షులు , సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ఎల్‌సి అధికారులు, సాగునీటి సంఘాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. బుక్కరాయసముద్రం చెరువుకు సంబంధించిన సమస్యలు, బి.పప్పూరు దుర్గమ్మ చెరువుకు సంబంధించిన అంచనాలు, చామలూరు గ్రామంలో చెక్‌డ్యాం పనులు ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడంపై అధికారులను వివరణ కోరారు. గూగూడు చెరువు నుంచి నడింపల్లి గ్రామానికి నీరు విడుదల చేయడం, సలకం చెరువుకు నీటి ప్రవాహం, వెస్ట్ నర్సాపురం దేవుల చెరువుకు నీరు విడుదల చేయడం, శింగనమల చెరువుకు నీటి విడుదలకు అవసరమైన స్లూయిసులు ఏర్పాటు చేయడం, పిఎబిఆర్ కాలువ నుంచి దుర్గం చెరువు, బండ్లపల్లి, పప్పూరు చెరువులకు నీరు విడుదల చేసే అంశంపై కాలువలకు జంగిల్ క్లియరెన్స్, లైనింగ్ పనుల అవసరంపై చర్చించారు. మదిరేపల్లి కాలువకు సంబంధించిన లైనింగ్ పనులు, షట్టర్ మరమ్మత్తులకు అవసరమైన ప్రాంతాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి, బొప్పేపల్లి చెరువులకు నీరు విడుదల చేసే అంశంపై ప్రధానంగా వారు చర్చించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ల పరిధిలోని రైతుల వాస్తవ పరిస్థితులను సాగునీటి సంఘాల అధ్యక్షులు వివరించి పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎల్‌సి అధికారులు, మైనర్ ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గిరిజనులు విద్యాపరంగా చైతన్యులు కావాలి

**- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వెంకటప్ప**

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, చైర్మన్ వెంకటశివుడుయాదవ్**



ఎస్‌టి కమిషన్ రాష్ట్ర సభ్యుడు వెంకటప్ప మాట్లాడుతున్న దృశ్యం



ఎస్‌టి కమిషన్ సభ్యుడిని ఎమ్మెల్యే జయరాం సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నేటి సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా గిరిజనులు విద్యాపరంగా చైతన్యులు కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యుడు వెంకటప్ప, స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, తదితరులు పేర్కొన్నారు. ఎస్‌టి కమిషన్ సభ్యుడు వెంకటప్ప అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం గుత్తికి చేరుకున్నారు. ఆయనకు స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బద్రివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా తదితరులు ఘనంగా ఆహ్వానం పలికి సత్కరించారు. అనంతరం మండలంలోని పి.ఎర్రగుడి గ్రామంలో డివిజన్ స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమస్యలపై ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరించారు. గిరిజన సంక్షేమంపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. అధికారులు తమ పరిధిలో వున్న గిరిజనుల గ్రామాల్లో పర్యటించి సమస్యలపై అవగాహన కల్పించుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం కమిషన్ సభ్యుడిని గజమాలతో ఘనంగా సత్కరించారు. తదుపరి మండలంలోని సేవా ఘడ్‌లో వెలసిన సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదుపరి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించారు. తదుపరి సేవాఘడ్‌లో వున్న గిరిజన సంక్షేమశాఖ పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుంతకల్లు, పత్తికొండ డిఎస్‌పిలు శ్రీనివాస్, వెంకటరామయ్య, గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, డిఎల్‌డిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ పుణ్యవతి, ట్రాన్స్‌కో ఈఈ పద్మనాభపిళ్ళై, ఏడిఈ సాయిశంకర్, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, డిప్యూటీ ఎంపిడిఓ నరసింహారెడ్డి, సర్పంచు పాపన్న, ఎంఈఓ రవినాయక్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప, ఉపాధ్యక్షులు రవీంద్రనాయక్, బిజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌నాయక్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వీరాంజి, కూటమి నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ మరణశాసనం కాదు.. అవగాహనతో అడ్డుకుందాం

**- అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం - కిమ్స్ సవీర కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా.విష్ణు ప్రియాంక**

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో



కిమ్స్ సవీర కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా.విష్ణు ప్రియాంక

క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఆరోగ్య సవాలుగా నిలుస్తున్నప్పటికీ, అనేక రకాల క్యాన్సర్లను ముందే నివారించటం, ప్రారంభ దశలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయటం సాధ్యమేనని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం మనకు గుర్తు చేస్తోంది. భారత్‌లో క్యాన్సర్ల వల్ల కలిగే అనారోగ్యం, మరణాల్లో పలు రకాల క్యాన్సర్ల వాటా గణనీయంగా ఉంది. అవగాహన పెరగడం, సమయానికివైద్య సేవలు పొందడంవల్ల ఫలితాలు గణనీయంగా మారుతాయి. జీర్ణాశయ క్యాన్సర్లలో ఆహార నాళం, కడుపు, కాలేయం, పాంక్రియాసిస్, పిత్తాశయం, చిన్నపేగు, పెద్ద పేగు (కోలన్) క్యాన్సర్లు ఉన్నాయి. దురదృష్టవశాత్తూచాలా మంది రోగులు వ్యాధి ముదిరిన దశలోనే ఆసుపత్రికి చేరుతున్నారు. అవగాహనలోపం, భయం, ప్రారంభలక్షణాలను నిర్లక్ష్యం చేయడమే దీనికి ప్రధానకారణాలు. పొగాకు వినియోగం, అధికమద్యం సేవనం, స్థూలకాయం, శారీరకచురుకుదనం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, దీర్ఘకాలిక ఆమ్లత్వం, కాలేయ వ్యాధులు, హెపటైటిస్ బి, సి వైరస్ సంక్రమణలు, కుటుంబ చరిత్ర వంటి అంశాలు జీర్ణాశయ క్యాన్సర్ల ప్రమాదాన్నిపెంచుతాయి. మారుతున్న జీవనశైలితో ఇవి యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. జీర్ణాశయ క్యాన్సర్ల ప్రారంభ లక్షణాలు చాలా సున్నితంగా ఉండి సాధారణ జీర్ణసమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. కడుపునొప్పి కొనసాగడం, కారణం లేకుండా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మింగడంలో ఇబ్బంది, మలంలో రక్తం కనిపించడం, దీర్ఘకాలిక అజీర్తి, కళ్లకు లేదా చర్మానికి పసుపు రంగు రావడం వంటి లక్షణాలనునిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని వారాలకుపైగా లక్షణాలు కొనసాగితే తప్పనిసరిగావైద్యులను సంప్రదించాలి. క్యాన్సర్‌పై పోరాటంలో ముందస్తు గుర్తింపే అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. ఎండోస్కోపీ, కాలనోస్కోపీ, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్‌లు, రక్త పరీక్షలు వంటి స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌నుప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ముఖ్యంగా కోలన్ క్యాన్సర్‌ను తొందరగా గుర్తిస్తే 90 శాతం కంటే ఎక్కువగా పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. అందుకేఅధిక ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా అవసరం. చాలా జీర్ణాశయ క్యాన్సర్లకు శస్త్రచికిత్సే ప్రధాన చికిత్స. ల్యాపరోస్కోపిక్, మినిమల్లీ ఇన్వేసివ్ వంటి ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులు క్యాన్సర్ చికిత్సను మరింత సురక్షితంగా, సులభంగా మార్చాయి. చిన్న గాయాలు, తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, మెరుగైన జీవన నాణ్యత ఇవి అందించే ప్రధాన ప్రయోజనాలు. కీమోథెరపీ, రేడియోథెరపీ, టార్గెటెడ్ థెరపీలతో కలిపి చేయడం వల్ల అనేక మందికి దీర్ఘకాలిక జీవితం, పూర్తిస్థాయి నయం సాధ్యమవుతోంది. క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో నివారణ కీలక పాత్ర పోషిస్తుంది. పొగాకు మానడం, మద్యం పరిమితంగా వినియోగించడం, ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవడం, పండ్లు–కూరగాయలు–ఫైబర్ అధికంగా ఉన్న సమతుల ఆహారం తీసుకోవడం, శారీరకంగా చురుకుగా ఉండడం, హెపటైటిస్ బి టీకా వేయించుకోవడం ద్వారా జీర్ణాశయ క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ప్రమాదకారక అంశాలు ఉన్నవారు క్రమం తప్పకుండాఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజున క్యాన్సర్‌పై ఉన్న భయం,అపోహలను దాటివెళ్లాలి. క్యాన్సర్ అనేది ఎప్పుడూ మరణశాసనంకాదు. అవగాహన, ముందస్తునిర్ధారణ,సమయానికి చికిత్స ప్రాణాలను కాపాడతాయి. శరీరం ఇచ్చేసంకేతాలను గమనించి వెంటనే వైద్య సలహా తీసుకోవడం నయం మరియు వ్యాధి ముదిరే దశ మధ్యతేడాను నిర్ణయిస్తుంది. అవగాహన, నివారణ, సమయోచిత వైద్యంతో కలిసి పనిచేస్తే జీర్ణాశయక్యాన్సర్ల ప్రభావాన్ని తగ్గించి అనేక కుటుంబాలకు ఆశను అందించగలము.